విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

‘పోలవరం’ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి
సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి మౌలిక సదుపాయాలతో కాలనీలు నిర్మించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణం కొరకు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాతా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో నిర్వాసిత కాలనీలో ఎర్రవరం, వాడపల్లి, టేకూరు,శివగిరి, తాట్కూరు గుమ్ము, జగన్నాధపురం, నిర్వాసిత కాలనీలో జీపు జాత ప్రారంభించారు. నిర్వాసితులను స్వయంగా కలిసి కాలనీలోని మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీపీఐ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 7.20 లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాల కు తాగునీరుతో పాటు 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధాని మోడీ ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని విమర్శించారు. నిర్వాసితుల జాబితాను తగ్గించి నష్ట పరిహారం చెల్లించకుండా కేంద్రం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు తొలుత 45.72 మీటర్లకు డిజైన్ చేసి ప్రస్తుతం 41.15 కుదించడం కుట్రలో భాగమేనన్నారు. ఎత్తు తగ్గించడం వలన బహుళార్థ సాధక ప్రాజెక్టు మినీ రిజర్వాయర్‌గా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రానికి ఇంత నష్టం జరుగుతున్నా సీఎం జగన్ మాత్రం తన కేసులకు భయపడి కేంద్రాన్ని నిలదీయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ తొలి నుండి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నిర్వాసిత మండలాన్ని యూనిట్‌గా తీసుకొని అందరికీ ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ అందజేసి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామాలను తరలించే నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు రూ.10 లక్షల ప్యాకేజీ అందజేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే నిర్వాసిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సీపీఐ డిమాండ్ చేస్తున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్తులో పోరాటాల ద్వారా ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈనెల 26న పోలవరంలో జరిగే బహిరంగ సభకు నిర్వాసితులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొప్పుల నాగరాజు, ఏపీ గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, వీరంకి దుర్గారావు, ఒరుసు శ్రీను, మహిళా సమాఖ్య సభ్యురాలు కుమారి పాల్గొన్నారు.

డ్రైవర్‌కు ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే ఉండి చికిత్స పొందుతున్న కొయ్యలగూడెం గ్రామానికి చెందిన టాటా మ్యాజిక్ డ్రైవర్ నాని కి పట్టణానికి చెందిన స్నేహ మిత్ర టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షులు వెలగల ధనరాజు, ఆంధ్రప్రదేశ్ టాటా మ్యాజిక్ యూనియన్ గ్రూప్ అడ్మిన్ అధ్యక్షులు ఏసు చేతుల మీదగా రూ. 40,000 వేల ఆర్థిక సహాయాన్ని నాని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ మోటార్ ఫీల్డ్ లో ఉంటూ పలు ప్రమాదాలకు గురవుతున్న డ్రైవర్ కుటుంబాల వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. యూనియన్ లో ఉంటూ ప్రమాదాలకు గురవుతున్న టాటా మ్యాజిక్ డ్రైవర్లకు యూనియన్ ఎప్పుడు సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధూళిపాల సత్యనారాయణ ,దార్ల సత్యనారాయణ, వెంకట్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సత్యదేవుని సాక్షిగా పవన్ అబద్ధాలు: గ్రంధి

విశాలాలాంధ్ర-భీమవరం టౌన్: సత్యదేవుని సాక్షిగా పవన్ కల్యాణ్ అబద్ధాలు ఆడుతున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆరోపించారు. జగనన్న ఆణిముత్యాలులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన ఎన్ని హోమాలు, యజ్ఞాలు చేసినా అవి వ్యర్థం అని వ్యాఖ్యానించారు. నూటికి నూరు శాతం ఓట్లు పోలైతే ఎవరైనా అబ్జెక్షన్ పెడితే ఆ సమయంలో రీపోలింగ్ పెట్టే అవకాశం ఉంటుందని, ఇది చాలా విచిత్రమని, లక్ష ఓట్లు ఉంటే లక్ష పదివేల ఓట్లు ఎలా పోలవుతాయి, ఆయనకు అసలు బుర్ర ఉండే మాట్లాడుతున్నాడనా అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యదేవుని ఆలయం వద్ద తన రెండు చెప్పులు పోయాయని పవన్ కల్యాణ్ మాట్లాడడం చాలా దారుణమన్నారు. పవన్ కల్యాణ్ చాలా ఒత్తిడిలో ఉన్నారని వ్యాఖ్యానించారు.

19 నుంచి డిగ్రీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర-గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023 -2024 విద్యా సంవత్సరానికి, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు అడ్మిషన్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమై 24 వరకు మేజర్, మైనర్ సబ్జెక్టులు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి శనివారం పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ పీ మధురాజు, డాక్టర్ టీ అక్కిరాజు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-నిడమర్రు: జనసేన పార్టీ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తాపాన్ని తగ్గించేందుకు ప్రజల ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి శ్రీలక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్, ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆర్థిక సౌజన్యలో నెల రోజుల నుండి నేటి వరకు గ్రామాల్లో బస్టాండ్లో నిల్చున్న ప్రయాణికుల వద్దకు మొబైల్ ద్వారా వచ్చి మజ్జిగ అందజేస్తున్నారు.నిడమర్రు మండలం క్రొవ్విడి, బావయిపలెం, గణపవరం గ్రామలలో పాదచారులకు, ప్రయాణికులకు, ఉపాధి హామి కూలీలకు మజ్జిగ అందచేశారు. జనసేన నేతలు ఇంద్ర గోవిందు, జనసైనికులు పాల్గొన్నారు.

గొల్లపల్లి హైస్కూల్లో డిజిటల్ టెలివిజన్

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ టెలివిజన్లు ఏర్పాతులో భాగంగా మండలంలోని గొల్లపల్లి శ్రీఅన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 7 డిజిటల్ టెలివిజన్ లు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి రాధికారాణి తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడానికి డిజిటల్ టెలివిజన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొకినాల వెంకటేశ్వరమ్మ , కో ఆప్షన్ సభ్యులు ఎం లెనిన్, విద్యా కమిటీ చైర్మన్ పల్లగాని వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థి మారేశ్వర రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర-టి నరసాపురం: పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మండలంలోని టీ నరసాపురం పంచాయతీ, కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్యా హర్షితను ఏలూరు జిల్లా కలెక్టర్ జి ప్రసన్న వెంకటేష్ సత్కరించారని విద్యార్థిని కుటుంబీకులు శనివారం తెలిపారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్యా రాజా నాయక్, దేవి దంపతుల కుమార్తె భూక్య హర్షిత 2022-23 విద్యా సంవత్సరంలో బుట్టాయిగూడెం మండలం బూసరాజు పల్లి గిరిజన గురుకుల పాఠశాలల్లో పదవ తరగతిలో 530 మార్కులు సాధించింది ఉత్తమ ప్రతిభ కనబర్చినందులకు గాను జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ పద్మశ్రీ ల చేతుల మీదుగా విద్యార్థిని సన్మానించి సర్టిఫికేట్ అందించారని వారు తెలిపారు.

చాట్రాయికి రాష్ట్ర స్థాయి గుర్తింపు తేవాలి

విశాలాంధ్ర-చాట్రాయి: ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవడం ద్వారా ఉన్నత స్థానాన్ని అధిరోహించడం ద్వారా చాట్రాయిని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని కోరారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎస్‌వి బ్రహ్మాచారి ఆధ్వర్యంలో నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, పతకాలను తహశీల్దార్ చేతులు మీదుగా బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

వైయస్సార్ పశు బీమా పథకం రైతులకు వరం

విశాలాంధ్ర-గణపవరం: వైఎస్సార్ పశు బీమా పథకం పాడి రైతులకు వరం లాంటిదని జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ నెహ్రూ బాబు అన్నారు. గణపవరం మండలం పిప్పర గ్రామం పశువైద్యశాలలో శనివారం పశు బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నెహ్రూ బాబు మాట్లాడుతూ పాడి రైతులు, గొర్రెలు, మేకలు పెంపకం దారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ పశు బీమా పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల పాడి రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. పశు సంవర్థక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామచంద్రరావు, సహాయ సంచాలకులు డాక్టర్ నాయక్, పిప్పర పశువైద్యాధికారి డాక్టర్ నాగజ్యోతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనుల తనిఖీ

విశాలాంధ్ర-కాళ్ళ: కాళ్ళ మండలం, కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నాడు -నేడు పనులను జిల్లా కలెక్టరు ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనులను నిశితంగా పరిశీలించి ఇప్పటివరకు చేసిన ఖర్చులకు సంబంధించిన బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. నాడు- నేడు పనులు అకౌంటు బులిటీతో అత్యంత బాధ్యతతో చేపట్టాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే క్షమించేది లేదని కలెక్టరు తెలిపారు. మిగిలిన పనులు శ్రద్ధ పెట్టి పూర్తి చేయించాలని సూచించారు. కోపల్లె అంగన్వాడీ కేంద్రంలో స్టాకు రిజిస్టరు, స్టాకును జిల్లా కలెక్టరు పరిశీలించారు. కోడి గుడ్డు సైజ్‌ను స్వయంగా పరిశీలించి నిర్ణీత బరువు ఉన్నది లేనిది తూకం వేయించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్ నాణ్యతను పరిశీలించారు. మీ పరిధిలో ఎంత మంది గర్భిణీలు, ఎంత మంది బాలింతలు ఉన్నారని వివరాలు తెలుసుకుని, వారందరికీ కిట్లు సరిపోతాయా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అర్థం అయ్యే రీతిలో విద్యాబుద్ధులు నేర్పించాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టరు తనిఖీ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: ఎక్కువ నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ డీ మేరీ ప్రశాంతి, డీఐజీ జీవీజీ అశోక్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నమోదు అవుతున్న కేసులు, ప్రాపర్టీ కేసుల వివరాలు, రికవరీ, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవడానికి చేసిన చర్యలు, ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన కార్యక్రమాలు సిబ్బంది కోసం తీసుకున్న సంక్షేమ చర్యలు పలు అంశాలపై సమీక్షించారు. జిల్లా ఎస్ పి డి. మేరీ ప్రశాంతి, అదనపు ఎస్ పి ఎం జె వి భాస్కర్ రావు,ఎస్ ఇ బి అదనపు ఎస్ పి ఎన్ సూర్య చంద్ర రావు, డిఎస్ పి లు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతో పేదరికం రూపుమాపుదాం

విశాలాంధ్ర-ఏలూరు: పేదరికాన్ని పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమని జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గోదావరి సమావేశపు హాలులో శనివారం ‘జగనన్న ఆణిముత్యాలు’ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఇంటర్, పదో తరగతులలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. పదిలో జిల్లాలో ప్రథమ స్థానం పొందిన ఏడుగురు విద్యార్థులకు రూ.50 వేలు, ద్వితీయ స్థానం పొంది 8మంది విద్యార్థులకు రూ. 30 వేలు, తృతీయ స్థానం పొందిన 8మంది విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున కలెక్టర్ అందించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యలో జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ.50 వేలు చొప్పున జిల్లా కలెక్టర్ అందించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన 241మంది విదార్థులకు ప్రథమ బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ స్థానం పొంది విద్యార్థులకు రూ. 2 వేలు, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.1000 చొప్పున 719 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎస్ .వి. రవిసాగర్, జిల్లా ఒకేషనల్ విద్యాశాఖాధికారి ప్రభాకర్, విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటావధాని, ప్రభృతులు పాల్గొన్నారు.

పేదల సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు



విశాలాంధ్ర-ఉండి: భూమి కోసం భుక్తి కోసం 86 ఏళ్లుగా ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ పేదల సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ లక్షలాది ఎకరాలు పేదలకు పంచిపెట్టిందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సీపీఐ ఉండి కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సనపల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఏపి వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 24 నుంచి 26 వరకు బాపట్ల జిల్లా బాపట్లలో జరుగుతాయని బండి తెలిపారు. ఆగస్టు 24న వేలాదిమంది గ్రామీణ పేదలతో కూలీ దండు ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వందలాది మంది గ్రామీణ పేదలు తరలిరావాలని ఆయన కోరారు. బీకేయంయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, బికెయంయు రాష్ట్ర మహాసభలు జిల్లా మహాసభలు జయప్రదానికే జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ బాధ్యులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తమరాని శ్రీనివాసు, లక్ష్మీనారాయణ, గొల్లయ్య పాల్గొన్నారు.

విద్యలో పోటీతత్వం పెరగాలి: కారుమూరి

విశాలాంధ్ర-భీమవరం: విద్యార్థులలో విద్యా పట్ల పోటీతత్వం పెంచి చదువుకునేలా ప్రోత్సహించేందుకు జగనన్న ఆణి ముత్యాలు పేరిట ప్రోత్సాహకాలను అందజేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక ఎ.యస్.ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి డా.కారుమూరి, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు. మంత్రి కారుమూరి మాట్లా డుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ.68 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు ట్యాబ్ లను అందజేసి ఇప్పటికే బైజ్యూస్ అనుసంధానం చేయడంతో పాటు, ఎల క్ట్రానిక్ డిస్ప్లే ద్వారా విద్యను అందించేందుకు ఐఎఫ్ఎ ప్యానల్‌ని కూడా అందుబాటులోనికి తీసుకు రానున్నట్టు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు తెరిచేనాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, తదితర వస్తు వులు అందించాలని ప్రభుత్వం సంకల్పించి ఆరు నెలల ముందే టెండర్లను పిలిచి పాఠశాల ప్రారంభం నాటికి పిల్లలకు విద్యా కానుక పేరిట అంద జేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ విద్యకు పెద్దపీట వేశారన్నారు. ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా 2023 ఏప్రిల్ 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.50,30,15, వేల చొప్పున నగదు బహుమతిగా అందజేశారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో గ్రూపుల వారీగా టాప్ వన్ విద్యార్థికి రూ.50వేలు అందజేయడం జరిగింది. జిల్లాలో జగనన్న ఆణిముత్యాలు ద్వారా పాఠశాల స్థాయిలో660 మంది పురస్కారాలు పొందారు. జిల్లా డీఈవో ఆర్. వెంకటరమణ, ఆర్ ఐ ఓ చంద్రశేఖరరావు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబరావు, స్థానిక నాయకులు గూడూరి ఉమా బాల, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.3 కోట్ల61 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ నాని అన్నారు. శనివారం ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో సుమారు రూ.3 కోట్ల 61 లక్షల 77 వేలు వ్యయం తో నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలు ఆళ్ళ నాని, జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్, మేయర్ నూర్జహాన్ పెదబాబులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆళ్ళ నాని మాట్లాడుతూ ఏలూరు అర్బన్ పరిధిలో సుమారు 5 కోట్లతో 10 అర్బన్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ గాను 5 అర్బన్ వైయస్సార్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఆధునీకరించడం మిగిలిన 5, అర్బన్ హెల్త్ క్లినిక్ లో 3 అర్బన్ వైఎస్ఆర్ క్లినిక్‌లు ప్రారంభించామని తెలిపారు. నగరపాలిక పరిధిలో సుమారు ఐదు కోట్లతో 4 శ్మశాన వాటికలో సౌకర్యాలు మెరుగు పరిచామన్నారు. గ్యాస్ ఆధారిత విద్యుత్తు దహన వాటిక స్మశానాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలందరూ తాగునీరు అందించే లక్ష్యంతో త్రాగునీటికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని శాసనసభ్యులు కోరారు. అనంతరం ఆళ్ల నాని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మేయర్ నూర్జహాన్ పెదబాబు మొక్కలు. నాటారు. ఏలూరు నగరపాలక డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్ బాబు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ ఎన్ చిరంజీవులు, కార్పొరేషన్ కమిషనర్ ఎన్ వెంకటకృష్ణ, డిఎంహెచ్వో డా. ఆశ, డిప్యూటీ కార్పొరేషన్ కమిషనర్ అనురాధ, నగరపాలక సంస్థ ఎస్సీ జిప వెంకటేశ్వరరావు, స్థానిక తాసిల్దార్ సోమశేఖర్, 39 34 18 21 డివిజన్లోని కార్పొరేటర్లు కిలాడి జ్యోతి దుర్గారావు ఎర్రంశెట్టి సుమన్ ఇనపనూరి కేదారేశ్వరి జగదీష్, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు యాంటీ లార్వా ఆపరేషన్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పట్టణంలో దోమల నిర్మూలనకు యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టినట్లు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ శనివారం తెలిపారు. దోమల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. రాత్రి సమయంలో ఫాగింగ్ చేస్తున్నామన్నారు. దోమలకు ఆవాసాలైన మురుగు కాలువల్లో నీటి కుంటల్లో బోదుల్లో యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టామన్నారు. గుడ్డు దశలోనే దోమల నిర్మూలించేందుకు స్ప్రే చేస్తున్నామన్నారు. ఆయిల్ బాల్స్ గంబుషియా, చేపలు వంటివి కూడా నీరు నిలవ ఉండే ప్రాంతాల్లో వదులుతామన్నారు. పారిశుధ్య మెరుగుపరచడం మురుగు కాలువలు పరిశుభ్రపరచడం తో పాటు, ఫాగింగ్ యాంటీ లార్వా ఆపరేషన్ వంటి చర్యలతో పట్టణ ప్రజలకు దోమల బారి నుండి విముక్తి కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ తెలియజేశారు.

ప్రతిభకు పురస్కారం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: విద్యార్థులు చదువుల్లో తమ ప్రతిభను కనబరిచి గ్రామానికి, మండలానికి, పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం ఎంతో గర్వకారణమని పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి పేర్కొన్నారు. పరింపూడి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఆణిముత్యాలు కార్యక్రమంలో సర్పంచ్ విజయ కుమారి పాల్గొన్నారు. పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు ఆమె బహుమతులను అందజేశారు. ఎంపీపీ గంజి మల రామారావు, జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ మట్ట వనజాక్షి, ఎంపీటీసీలు ఘంటా శ్రీనివాసరావు, ఘంటసాల సీనమ్మ, టీచర్లు పాల్గొన్నారు.

నిరుపేదల ఇళ్లు తొలగింపు హేయం

విశాలాంధ్ర-ఏలూరు: ముందస్తు సమాచారం లేకుండా నిరుపేదల ఇళ్లు తొలగించడం హేయమైన చర్య అని టీడీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పాత బస్టాండ్, 34వ డివిజన్ వద్దగల డీఎంహెచ్ఓ కార్యాలయం వెనుక సుమారు 50 సంవత్సరాల నుంచి పేదలు నివాసం ఉంటున్న ఇళ్లను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శనివారం తొలగిస్తు, తొలగింపు సమాచారాన్ని బయటకు తెలియకుండా జేసీబీలతో ఇళ్లను కులుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తన బృందంతో బాధిత ప్రాంతానికి వెళ్లడంతో మున్సిపల్ అధికారులు పలాయనం చిత్తగించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని, తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ పూజా నిరంజన్, మాజీ కార్పొరేట్ మారం అను, బోరోతు బాలాజీ, మాజీ విప్ గూడవల్లి వాసు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ.26 వేలు జీతమివ్వాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : అంగన్వాడీలకు కనీస వేతన చట్ట ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాలాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆమె తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ అమలకు అంగన్వాడీలకు టీఏడీఏలు రెగ్యులర్గా చెల్లించాలన్నారు. అంగన్వాడీలకు రకరకాల యాప్‌లను ప్రవేశపెట్టి పనిభారం పెంచారని దీనిని తగ్గించాలన్నారు. మినీ సెంటర్లోని వర్కర్లను మెయిన్ వర్కర్లుగా రాజకీయ నాయకుల జోక్యం లేకుండా నియమించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భవిష్యత్‌కు గ్యారెంటీ చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-చాట్రాయి: మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పించే సత్తా చంద్రబాబుకే ఉందని టీడీపీ నూజివీడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు. శనివారం మండలాల్లోని సోమవారం గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు యర్రోజు రాంప్రసాద్ నాయకత్వంలో టిడిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇంటింటికి తిరుగుతూ కరపతరాలను పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,గ్రామనాయకులు బూబత్తులమధు వీర వెంకయ్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలలో వైష్ణవికి 115 వ ర్యాంక్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన గంటా హేమ వైష్ణవి జాతీయస్థాయిలో 115వ ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో 89వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హేమ వైష్ణవిని శనివారం ఘనంగా సత్కరించారు. జంగారెడ్డిగూడెం రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు దాకారపు కృష్ణ, కార్యదర్శి పూడా రాంగోపాల్(గోపీ) నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం హేమ వైష్ణవిని పూలమాలలు, దుశ్శాలువాతో సత్కరించి రోటరీ ప్రశంసాపత్రం అందజేశారు. రోటరీ చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, రోటరీ ప్రతినిధులు కేఎల్ఎన్ ధనకుమార్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, బవిరిశెట్టి హనుమాన్ తిలక్, ఎం గంగాధర్, వైష్ణవి తల్లిదండ్రులు గంటా భాస్కర రావు, సురేఖ పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన 5గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చేతులమీదుగా అవార్డులు అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజారావు శనివారం తెలిపారు. భీమవరంలో జరిగిన జగనన్న అణిముత్యాల కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు జి.బాబి, కె. కార్తీక్, ఐ. వెంకట్ కుమార్, బి.సురేష్ కుమార్, టి.బాలాజీలను మంత్రి కారుమూరి, కలెక్టర్ పి. ప్రశాంతి చేతులమీదుగా సత్కరించి అవార్డులను, నగదు బహుమతులను అందజేశారన్నారు. ప్రిన్సిపాల్ రాజారావును సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, డీఈఓ వెంకటరమణ, డీవైఈవో రవీంద్ర భారతి, ఎంఈవో హనుమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

జులై 1 నుంచి గ్రహణం మొర్రి చికిత్సలు

విశాలాంధ్ర-కాకినాడ: ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి భాగస్వామ్యములో రాష్ట్రానికి చెందిన చిన్నారులు, యువకులకు "మిషన్ స్మైల్" పేరిట ఉచిత గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సలను జూలై 1నుండి 4వ తేదీ వరకు అందిస్తోందని డిఎంఈ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం, సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత దేవిలు తెలిపారు. శనివారం కాకినాడ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు విజయవాడ, విజయనగరం, విశాఖపట్నం మిషన్ల ద్వారా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్లో 520 మించి రోగులతో మొత్తం రాష్ట్రంలో 1200కు మించి శస్త్ర చికిత్సలు చేశారని చెప్పారు. జూలై 1వ తేదీన సుమారు 70-80 మంది రోగులు ప్రాథమిక పరీక్షల నిమిత్తం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం జూలై 2 నుండి 4 వరకు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరుగునన్నారు. నాలుగు రోజులలో నిర్వహించబడే సమగ్ర గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సల శిబిరం (మిషన్) ద్వారా ప్లాస్టిక్ సర్జరీ, అనస్థీషియాలజీ, పిడియాట్రిక్స్, డెంటిస్ట్, స్పీచ్ లాంగ్వేజ్, పేథాలజీ, నర్సింగ్ వంటి విభాగాలలో దేశానికి చెందిన వైద్య నిపుణులతో సుమారు 50 మందికి మించి శస్త్ర చికిత్స అందించగలమని తెలిపారు. ముత్తూట్ పప్పాచన్ ఫౌండేషన్ (ఎంపిఎఫ్) అవసరమైన సహాయ సహకారాలు అందచేస్తుందన్నారు. రోగులకు ఉచిత రవాణా సదుపాయం, ఆహారం, నివాసం, వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు, మందులు అందించనున్నట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగులకు ఉచిత శస్త్ర చికిత్సానంతర సదుపాయాలు కల్పింస్తారని, కాకినాడకు దగ్గరగా ఉన్న జిలాలలో సుమారు 35-40 మంది రోగులకు ఆసుపత్రి వర్గాలు గుర్తించామని నరసింహం, హేమలతలు చెప్పారు. సంస్థ ప్రతినిధులు జోనల్ హెడ్ మణి కిరణ్, నేషనల్ ప్రోగ్రాం హెడ్ రెహమాన్, వైద్యులు రత్న భూషణ్, విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక విధానాలు: గీత

విశాలాంధ్ర-కాకినాడ: భావి భారత పౌరుల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక విధానాలను అమలుచేస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. శనివారం కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి కార్యక్రమం జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవార్డులు, నగదు పురస్కారాలు అందించే ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్పర్సన్ పెదపాటి అమ్మాజీ, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, వక్ఫ్బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, జిల్లాపరిషత్ ఇన్ఛార్జ్ సీఈవో ఎ.రమణారెడ్డి, కాకినాడ జిల్లా డీఈవో కేఎన్వీఎస్ అన్నపూర్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఆలోచించే ముఖ్యమంత్రి ఉండటం పిల్లల అదృష్టమని పేర్కొన్నారు. విద్య, వైద్యానికి సంబంధించి పేదలు పడుతున్న ఆవేదనను అర్థం చేసుకొన్న మొట్టమొదటి ముఖ్యమంత్రిగా నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని పేర్కొన్నారు. ఇప్పుడు తండ్రి చూపిన బాటలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగంలో ఒక్క అడుగు కూడా వెనక్కు వేయకుండా పేదలపై పడుతున్న భారాన్ని పూర్తిగా తగ్గించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అన్ని వర్గాల్లోనూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ, ఎక్కడాలేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వాలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి అవినీతి రహితంగా, అత్యంత పారదర్శకంగా పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని సూచిస్తూ ఎంపీ వంగా గీత అవార్డుల విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాస్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదో తరగతి విభాగంలో ఎనిమిది మేనేజ్మెంట్ల పరిధిలోని పాఠశాలల నుంచి టాప్-3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయడం జరుగుతోందని ఫస్ట్ ర్యాంకర్కు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్తో పాటు 50 వేల రూపాయల నగదు బహుమతిటీ సెకండ్ ర్యాంకర్కు సిల్వర్ మెడల్, సర్టిఫికెట్తో పాటు 30 వేల రూపాయల నగదు బహుమతిటీ థర్డ్ ర్యాంకర్కు బ్రాంజ్ మెడల్, సర్టిఫికెట్తో పాటు 15 వేల రూపాయలు అందించినట్లు తెలిపారు. ఇంటర్మీడియెట్ విభాగంలో ఏడు మేనేజ్మెంట్ల పరిధిలోని కళాశాలల నుంచి ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ/ఎంఈసీ గ్రూపుల్లో ఒక్కో గ్రూపు నుంచి ఫస్ట్ ర్యాంకర్కు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, 50 వేల రూపాయల నగదు బహుమతిని అందించడం జరుగుతోందన్నారు. జిల్లాస్థాయిలో మొత్తం 37 మందికి అవార్డులు, నగదు పురస్కారాలు అందించినట్లు తెలిపారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందని.. వారి ప్రోత్సాహం పల్లె విద్యార్థులు ఈ స్థాయిలో ప్రతిభ చూపగలిగారని.. అందుకే పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను, ర్యాంకర్ల తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా సత్కరిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో విద్యార్థులకు రైజ్ కార్యక్రమం ద్వారా ఇంగ్లిష్ నైపుణ్యాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా 12 వేల మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మొదటి స్థానాన్ని కాకినాడ గ్రామీణం, పి.వెంకటాపురం గురుకుల పాఠశాల విద్యార్థిని దడాల జ్యోత్స్న సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లాస్థాయి అవార్డుల విజేతల్లో 37 మందిలో 30 మంది అమ్మాయిలే ఉన్నారంటే అమ్మాయిలకు ఏ మేరకు ప్రోత్సాహం అందుతోందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని.. రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆకాంక్షించారు. **పండగ వాతావరణంలో అవార్డుల ప్రదానం :** జిల్లాస్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పండగ వాతావరణంలో విద్యార్థులకు కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్పర్సన్ పెదపాటి అమ్మాజీ, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, వక్ఫ్బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, కాకినాడ డీఈవో కేఎన్వీఎస్ అన్నపూర్ణ తదితరులు అవార్డులు, నగదు పురస్కారాల చెక్లను అందజేసి, అభినందనలు తెలియజేశారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సత్కరించారు. డీఈవో కేఎన్వీఎస్ అన్నపూర్ణను సత్కరించారు. కార్యక్రమంలో డీవీఈవో జీజీకే నూకరాజు, డీసీవో ఎ.మురళీకృష్ణ, జిల్లా గిరిజనసంక్షేమ అధికారి ఎ.విజయశాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

టీడీపీ ఆధ్వర్యంలో పలకరింపు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమ స్యలు తెలుసుకోవడానికి "పలక రింపు 'కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం, మరియు గిరిజన సబ్ ప్లాన్ గ్రామాలు కితమూరు పేట, బురద కోట, బాపన్న దొర, కొండపల్లి గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభకు ఘన స్వాగతం పలికిన గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ నా భర్త అయిన వరపుల రాజా ఆశయాలకి, మీ అందరి ఆశలకి వారధిగా పనిచేస్తాను అన్నారు. ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎలాంటి వైషమ్యాలు లేకుండా పనిచేయాలి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు అమరాధి వెంకట్రావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు, నియోజకవర్గ టిడిపి నాయకులు ముదునూరి మురళి రాజు, నిమ్మల రాంబాబు, లోండ లోవరాజు, రీసు సత్తిబాబు, గోంప ప్రవీణ, ఇళ్ల అప్పారావు, మిరియాల శ్రీను, చీకట్ల నాని, నిమ్మల అప్పారావు కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, కార్యకర్తలు టిడిపి అభిమానులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మరిడమ్మ జాతర ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన మరిడమ్మ అమ్మవారి జాతర శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆషాడ మాసంలో 37 రోజుల పాటు నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా, గరగర నృత్యం అమ్మవారి రథం బ్యాండ్ మేళాలు కోలాటాలతో అమ్మవారి సంబరం అంబరాన్నంటింది. దేవాదాయ శాఖ డిసి విజయరాజు,డిఈఒ పులి నారాయణమూర్తి, మునిసిపల్ చైర్ పర్సన్ బొడ్డు మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి ప్రారంభించారు. వారికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామ్మోహన్రావు, ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘన స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అధికారులు బాలయ్య సిబ్బంది అమ్మవారిని దర్శించుకుని, కొబ్బరికాయ కొట్టి జాతరను ప్రారంభించారు. అనంతరం గరగల నృత్యం, కోలాటం, పులి ఆట, భక్తులను ఎంతగానో అక్కట్టుకున్నాయి. అనంతరం కోట ముందు పురాతన చరిత్ర కలిగి మరిడమ్మ అమ్మవారు వెలిసియున్నారన్న ఆలయంలో గరగని ఎత్తుకుని పాత పెద్దాపురం సంబరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, కౌన్సిలర్లు విద్యపు రాజశేఖర్, విడదాసరి రాజా, చల్లా చినవీర్రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు తూతిక రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు డీఎంఈకి వినతి

విశాలాంధ్ర-కాకినాడ: మిషన్ స్మైల్ ప్రోగ్రాంపై జీజీహెచ్ కాకినాడకు విచ్చేసియున్న డిఎంఇ డా డివిఎల్ నరసింహారావుకి జీజీహెచ్ కాకినాడ ఉద్యోగుల సమస్యలపై ఆయనకు గోదావరి జిల్లాల ఆరోగ్య ప్రధాయనిగా సేవలందిస్తున్న గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ కాకినాడలో గత 40సం. క్రితం నియమించబడిన స్టాఫ్నర్స్ సహాయకులైన ఎంఎన్ఒస్ ఎఫ్ఎన్ఒస్ నాగ్గవ తరగతి సిబ్బంది ఓల్డ్బెడ్ స్ట్రింత్ ప్రకారాలుతోనే నేటికి కొనసాగించుచున్నారు. గతం కంటే జీజీహెచ్ కెకెడికు వచ్చే రోగుల సంఖ్య 3రెట్లు పెరిగినది. అలాగే ఒపి, బ్లాక్స్, వార్డులు, ఇన్ సెంటివ్ కేర్ యూనిట్లు ఎఐసియు, ఎస్ఐసియులు, ఆర్ఐసియులు, ఆపరేషన్ థియేటర్సు వంటి మొదలగు బ్లాకులు పెరిగినవి. కావున ప్రస్తుత బెడ్ స్ట్రెంత్ ప్రకారాలు పై కేటగిరి ఉద్యోగులను నియమించాలి. ఇన్ సర్వీస్ క్యాండిటెస్ట్గా, ల్యాబ్ టెక్నిషియన్ ట్రైనింగ్ పూర్తి చేసిన జీజీహెచ్ కెకెడి మరియు కెఎంసి కెకెడి ఉద్యోగులకు యాస్ ఫర్ జిఒఎంఎస్ నెం.243 హెచ్ఎం & ఎల్డబ్ల్యు డిపార్ట్మెంట్ ప్రకారము ల్యాబ్ టెక్నీషియన్కి ప్రమోషన్స్ ఇప్పించవలసిదినగా కోరుతున్నారు. జీజీహెచ్ కెకెడి వార్డు, ఒపిస్ ల్యాబ్స్ నందు నేటికి మాన్యువల్ పద్ధతిలోనే రక్త పరీక్షలు చేయుచున్నారు. అధిక సంఖ్యలో ప్రభుత్వం వారు నిర్వహించు ఆరోగ్యశ్రీ పథకాల వల్ల అధిక సంఖ్యలో రోగులు వస్తున్నందున మాన్యువల్ పద్ధతిలో రక్త పరీక్షలు నిర్వహించడం వలన సమయం ఎక్కువ పడుచున్నందువలన పేషెంట్స్కి ఇబ్బంది కలుగుచున్నది. కావున (సిబిపి) కాల్ కంట్రోల్ ఎనలైజేషన్ 6 ఇప్పించవలసినదిగా కోరుచున్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని రెగ్యులర్ చేయవలసినదిగా కోరుచున్నారు. పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిఎంఇకి వినతి పత్రం అందజేశారు. వీరిలో రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ మరియు బ్రాంచ్ సెక్రటరీ అయిన బి స్వామిబాబు, బ్రాంచి అధ్యక్షులు కట్టిమేను మోహన్రావు, బ్రాంచి కోశాధికారి ప్రసన్నకుమార్ వినతి పత్రం అందచేశారు.

బంగారం పేరుతో రూ.3కోట్లు స్వాహా

విశాలాంధ్ర-కాట్రేనికోన: బంగారు నగలు చేసి ఇస్తానని మూడు కోట్ల రూపాయలు కాజేసి ముఖం చాటేయడంతో బాధిత కుటుంబాలు రోడ్ ఎక్కాయి. వివరాల్లోకి వెళితే కాట్రేనికోన గ్రామంలో కొన్నేళ్లుగా జ్యూయలర్ షాపు నిర్వహిస్తున్న అత్తిలి శ్రీధర్, శ్రీకాంత్ అన్నదమ్ములు మండలంలోని గ్రామాల్లో దాదాపు 300 మంది వద్ద మూడు కోట్ల రూపాయలు తీసుకొని బంగారు వస్తువులు చేసేస్తామని మూడేళ్లుగా వాయిదాలు వేస్తుండడంతో శనివారం ఉదయం బాధితు కుటుంబాలు కాట్రేనికోనకు ఒక్కసారిగా తరలివచ్చి నిందితులమ్మేసిన ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. చాలామంది వద్ద లక్షల రూపాయలు అప్పులు కూడా చేశారు. ఇదే సమయంలో నిందితుడు శ్రీధర్ మత్తు బిల్లలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాట్రేనికోన ఎస్సై శ్రీనివాస్ రంగప్రవేశం చేసి నిందితులను, బాధితులను పోలీస్ స్టేషన్కు పిలిచి విచారణ చేపట్టారు. అయితే సాయంత్రం వరకు పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందలేదు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. నడవపల్లి గ్రామానికి చెందిన పోలవరపు వీరేశ్వర రావుతోపాటు మరో 300 మంది బాధితులు ఫిర్యాదులు ఇచ్చేందుకు సన్నద్ధమయ్యారు.

పశువులతో ప్రయాణికులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో పశువులతో ప్రయాణ ికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో ఆవులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వాహనదారులు పలు ప్రమాదాలు గురవుతున్నారు. రహదారికి అడ్డంగా నిలబడి వాహనాలకు సైతం దారి ఇవ్వని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు గుర్తించి ఆవులను కట్టడి చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

తోరం రమేష్కు నివాళి

విశాలాంధ్ర-అమలాపురం: ఇటీవల అనారోగ్యంతో మరణించిన తోరం రమేష్కు హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ అమలాపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనుముల పద్మరాజు మాట్లాడుతూ జిమ్ను నిర్వహణతో పాటు మంచి శిక్షణ నైపుణ్యమును బాడీ బిల్డింగ్ క్రీడాకారులకు నేర్పి ప్రతిభగల క్రీడాకారులను అమలాపురం నుంచి అందించి, పోటీలను కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేవాడని తెలిపారు. బాడీ బిల్డింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఒంటెద్దు వెంకన్న నాయుడు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ కోచ్ అంటే ఇలా ఉంటారా అనే విధంగా ఉంటూ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు కూడా క్రమ పద్ధతిలో కఠోర శిక్షణ ఇచ్చేవారని బాడీ బిల్డింగ్ క్రీడకు ఎంతో సేవ చేశారని తెలిపారు. అనంతరం తోరం రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అసోసియేషన్ మెంబర్స్ నగబేరి కృష్ణమూర్తి, గారపాటి చంద్రశేఖర్, చికురుమల్లి కిరణ్ కుమార్, చిక్కం రాజబాబు, నార్ని శీను, కురసాల శివ, సుంకర సుబ్బు, కంకిపాటి వెంకటేశ్వరరావు, జిమ్ క్రీడాకారులందరూ పాల్గొన్నారు.

రామిరెడ్డి ప్రకాష్కు సత్కారం

విశాలాంధ్ర - పిఠాపురం: మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు పురస్కరించుకొని వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా ఎంసెట్ ఉచిత కోచింగ్ మెటిరియల్ ఇవ్వడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంసెట్ ర్యాంకులలో మాధాపురం గ్రామానికి చెందిన రామిరెడ్డి ప్రకాష్ ఇంజనీరింగ్లో 1656 ర్యాంకు సాధించిన విద్యార్థిని సత్కరించారు. ఈ సందర్భంగా పిఠాపురం మాజీ శాసన సభ్యులు వర్మ మాట్లాడుతూ పిఠాపురంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఎందరో కలరని, వారు బాగా చదువు కోవాలనే ఉద్దేశ్యంతో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించామని, పేద విద్యార్థులు వర్మాస కావ్య ఫౌండేషన్ ద్వారా అందించే ఉచిత శిక్షణ తరగతులు ఎంతో బాగా ఉపయోగించుకున్నారని అన్నారు. ఉచిత శిక్షణ కార్యక్రమం మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజున మొదలు పెట్టడం, మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ర్యాంక్ సాధించిన రామిరెడ్డి ప్రకాష్, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులు కోచింగ్ నిమిత్తం కాలేజీ ఇచ్చిన మగాపు దైవం వారికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపి, ర్యాంకు సాధించిన విద్యార్థికి, ఉపాధ్యాయులకు సాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లుమల్లు విజయ్ కుమార్, రెడ్డం భాస్కరరావు, సకుమళ్ళ గంగాధర్ రావు, బర్ల అప్పారావు, ఎలుబండి రాజారావు, జవ్వాది జోగేశ్వరరావు, నల్లా శ్రీను, అడ్డగార్ల శివ, బస్వా నాగ సత్తులు, నూలు సుబ్రహ్మణ్యం, బాబురావు, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-కాకినాడ/రామచంద్రపురం: రామచంద్రపురం పురపాలక సంఘం 25 వార్డులో ఉన్న మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలిపారు. శనివారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం పురపాలక సంఘం 12వ సచివాలయం పరిధిలోని 25 వ వార్డులో గడపగడపకు కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై లబ్ధిదారుల నుండి స్పందనను తెలుసుకున్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు కుల, మతం భేదం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తమకు ఉన్న సమస్యలను మంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. అందులో భాగంగా ఉన్న డ్రైనేజీ సమస్యలతో పాటు రోడ్లు సమస్య గురుంచి విద్యుత్తు లైట్లు పై మంత్రి దృష్టికి తీసుకురాగా డ్రైనేజీ సమస్య పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి 25వ వార్డులో ఉన్న మార్కెట్ను సందర్శించి అక్కడ సమస్యలను స్థానిక వర్తకులు నుండి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని షాపుల్లో చేపట్టవలసిన మరమ్మతు పనులు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కే శ్రీకాంత్ రెడ్డికు మంత్రి ఆదేశించారు. భారతదేశంలో ఏ రాష్ట్రం అందించలేని పథకాలను ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని ప్రతి గడపగడపకి చేరుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం కమిషనర్ కే శ్రీకాంత్ లతోపాటు, 25వ వార్డు కౌన్సిలర్ కే కోటిపల్లి లక్ష్మీ శివాజీ ఇతర కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-అమలాపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం జనుపల్లె గ్రామం నందు నూతనంగా 40 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనమును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

లంకూరులో దొమ్మీకి దారితీసిన ఫోన్ సంభాషణ

విశాలాంధ్ర-సీతానగరం: లంకూరులో దొమ్మీకి దారితీసిన ఫోన్ సంభాషణ. మండలంలో సీతానగరం గ్రామం లంకురు నందు రామాలయం వద్ద రాత్రి సమయంలో ఫోన్ మాట్లాడుతున్న విషయమై చెలరేగిన వివాదం రెండు వర్గాల (కాపు-వడ్డీ)మధ్య గొడవకు దారి తీసింది. దీనిలో సుమారు రెండొందలకు మంది పైగా ఒక్కసారిగా కొట్లాటకు దిగగా రాళ్లదాడి చేసుకోవడంతో సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కూడా ఏమి చేయలేక పోయారు. దీనితో పై అధికారులకు సమాచారం ఇవ్వగా కోరుకొండ నుండి అదనపు బలగాలు రంగప్రవేశం చేసి లాఠీలకు పని చెప్పి ఇరు వర్గాలవారిని చెదరగొట్టారు. ఈ గొడవ విషయమై కోరుమిల్లి పట్టాభి ఇచ్చిన ఫిర్యాదుపై ఏడుకొండలు రాము అతని తండ్రి పై ఇద్దరిపై కేసు నమోదు చేసారు. గొడవకు కారణాల పై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇది ఇలాగే ఉండగా గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న గొడవకు కారణమైన మరియు మద్యం మత్తులో వున్న యువకులు పోలీసుల దెబ్బకు పరారీ అయిపోయారు. ఏది ఏమైనా మండలంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని పోలీసులు కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

విశాలాంధ్ర-గోపాలపురం: కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని గ్రామ సర్పంచ్ నూతంగి సరోజినీ దేవి అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శాస్త్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి మొదటి స్థానంలో ఉన్న నాబోతు లక్ష్మీ రజిత, 3000 రూపాయలు నగదు, మెడల్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ద్వితీయ స్థానంలోని మాదుగుల రత్నకుమారికి 2000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన గొల్ల సత్యవతి కి 1000 రూపాయలు, గ్రామ సర్పంచ్ నూతంగి సరోజినీ దేవి, చేతుల మీదుగా అందిస్తూ, అభినందించి సత్కరించారు. అదేవిధంగా సైన్సులో ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున సైన్స్ టీచర్ రాఘవ కుమారి నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నూతంగి.సరోజినీ దేవి,ఎంపీటీసీ, బూసి బేబీశ్వరి, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ పీతల ప్రసాద్ బాబు, ఏఎంసీ డైరెక్టర్ కొండేపాటి శ్రీనివాస్, సుందర్ రావు, గద్దె చంద్రశేఖర్, అరుణ కుమారి, కొలూరి సునీత, డేనియల్ రాజు, రమణ, శ్రీనివాసరెడ్డి, తేజస్విని, భీమేశ్వరరావు, రమేష్ మూర్తి, శ్రీదేవి.గ్రామ పెద్దలు, సి ఆర్ పి. కొయ్య నాగరాజు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనవాణిలో వెల్లువలా సమస్యలు

విశాలాంధ్ర బ్యూరో-కాకినాడ: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జిల్లాలో చేపట్టిన వారాహి యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతున్న తరుణంలో ప్రతీ నియోజకవర్గానికి రెండు రోజులు సమయం కేటాయించి అనేక వర్గాల సమస్యల తెలుగుసుకుంటూ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం రాత్రి పిఠాపురంలో బహిరంగ సభ అనూహ్య జయసందోహంతో ఇవిజయవంతం కావడంతో జనసేన నేతలు జోష్లో ఉన్నారు. రాత్రికి ఆకినాడకు చేరుకుని శనివారం స్థానిక ముత్తాక్లబ్లో జనవాణి జనం మధ్య జనం గోడు వింటూ ప్రతి సమస్యను ఓపికగా ఆలకిస్తూ పరిష్కారానికి భరోసా ఇస్తూ..జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కాకినాడలో జనవాణి-జనసేన భరోసా కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల దాష్టికాల బాధితులు. జయలక్ష్మి బ్యాంకులో డిపాజిట్లు కట్టి దగా పడ్డ రిటైర్డ్ ఉద్యోగులు.. పారిశుధ్య కార్మికులు, రజకులు, భవన నిర్మాణ కార్మికులు, కరెంటు బిల్లు ముసుగులో ఫించన్ కోల్పోయిన దివ్యాంగులు, టిడ్కో గృహాల బాధితులు, శాసనభ్యుల అరాచకాలకు ఇబ్బందులు పడుతున్న బాధితులు తమ కన్నీటి గాధలు పవన్ కళ్యాణ్కి చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరి ఆవేదనను ఆలకించిన పవన్ కళ్యాణ్ నేనున్నానంటూ జనవాణిలో సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చిన అందరికీ ధైర్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై, ప్రజా సమస్యలపై గళం విప్పుతానని భరోసా ఇచ్చారు. ఫించన్ కోల్పోయిన దివ్యాంగుడు మాడం శ్రీనివాస్కి వీల్ చైర్ కొనివ్వడంతో పాటు ఆర్థికంగా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరు మీరు ముఖ్యమంత్రి కావాలి సర్ అంటూ నిండు మనసుతో పవన్ కళ్యాణ్ని దీవించారు. కాకినాడ పట్టణ, రూరల్ నియోజకవర్గాల పరిధిలో శనివారం నిర్వహించిన జనవాణి-జనసేన భరోసా కార్యక్రమంలో 50కి పైగా సమస్యలపై అర్జీలు స్వయంగా స్వీకరించారు.

అక్రమ మట్టి ట్రాక్టర్లను అదుపు చేయరా?

విశాలాంధ్ర-కాట్రేనికోన: కాట్రేనికోన మండలంలో మట్టి మాఫియాకు అడ్డాగా మారింది. నిత్యం మట్టి ట్రాక్టర్లు రోడ్లపై స్వైరవిహారం చేస్తున్నాయి. పరి మితికి మించి మట్టి లోడుతో పరుగులు పెడుతున్నాయి. చెవుల్లో ఇయర్ ఫోన్లు పెట్టుకుని, పక్కన సౌండ్ బాక్షులు ద్వారా పాటలను వింటూ మలుపుల్లో కూడా కళ్ళెం లేని గుర్రం లా పరుగులు తీస్తుంటే వాహనాలు దారులు, పాదాచారులు హడులెత్తిపోతున్నారు. పాఠశాలలు కు వెళ్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈవిషయమై ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై వెళుతున్న యువకుడిని పక్కనుండి వచ్చిన మట్టి ట్రాక్టర్ ఢీకొనడంతో ఆసుపత్రికి పాలైన సంఘటన ఇటీవల దొంతికుర్రులో జరిగింది. ట్రాక్ట ర్లలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పర్మిట్లు ఏమీ ఉండవు. అయినా పోలీసులు పట్టించుకోరు. రోజు పోలీసులు మాత్రం ద్విచక్ర వాహనదారులకు లేనిపోని కారణా లతో ఫైన్లు వేస్తూ అప్పటికప్పుడే నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఫైన్ చెల్లిస్తేనే గాని వాహనాలు ఇవ్వకపోవడంతో వారు నిరసన తెలుపుతున్నారు. నిబంధనలకు విరు ద్ధంగా తిరిగే టాక్టర్లను నియంత్రించవలసిన రవాణాశాఖ సిబ్బందికి తీరిక దొరకడంలేదు. స్థానిక పోలీసులకు పట్టడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.